




ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 04-12-2025 | పేజీలు: 16


# ముఖ్యమంత్రి పర్యటనకు మూడంచెల భద్రత

- 700 మంది పోలీసు సిబ్బంది తో పటిష్టమైన భద్రతా చర్యలు
- 9 సెక్టార్లు గా విభజించి బందో బస్తు ఏర్పాటు
- హెలిపాడ్, మీటింగ్ ప్లేస్, పా ర్కింగ్, రోడ్ అన్ని ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు
- సిబ్బంది అందరూ కేటాయిం చిన విధులలో సక్రమంగా ఉం డాలి
- ఎవరికి కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో వారే పార్కింగ్ చేసే లా చూడాలి
- సిబ్బందికి చేయవలసిన విధు లపై సూచనలు
- సమావేశానికి వచ్చే ప్రతి ఒక్క రిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అను మతించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి ఎనుముల రేవంత్ రెడ్డి నే డు ఆదిలాబాద్ పర్యటన సం దర్భంగా ఆదిలాబాద్ లో పటి ష్టమైన మూడంచెల భద్రతా ఏ ర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజాన్ తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రే వంత్ రెడ్డి పర్యటన సందర్భం గా పోలీస్ సిబ్బందితో ఏర్పా టు చేయబడిన బందోబస్తు సి బ్బందితో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సమావేశం నిర్వహించారు.

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 3, (ప్రజా జ్యోతి)

2లో

# పూర్తి వసతులు అందించిన తర్వాతనే రామకృష్ణాపురం ఓపెన్ కాస్ట్ (ఫేజ్-2) బొగ్గు వెలికితీత పనులను ప్రారంభించాలి


- ప్రభావిత గ్రామాల, ఎం కే 4 ప్రాంత బాదితులు
- రామకృష్ణాపురం ఓపెన్ కాస్ట్ (ఫేజ్-2) ఏర్పాటు పై ప్రజాభి ప్రాయ సేకరణ
- పోలీసు బందోబస్తుమధ్య జరిగిన ప్రజాభి ప్రాయ సేకరణ

9లో



# క్యాష్ కొట్టు టికెట్ పట్టు..

- టికెట్ల ఆశ చూపి అధికారపార్టీ నేత భారీ వసూళ్లు
- మండలంలో వెల్లువెత్తుతున్న విమర్శలు





**చెన్నూరు డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):** స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన బడా నేత టికెట్ల ఆశ చూపి భారీ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెన్నూరు మండల గ్రామ పంచాయతీల్లోని సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక భాద్యతలను మంత్రి తనకే అప్పజెప్పాడని ఆశావాహులను నమ్మిస్తూ, ప్రజాధరణ లేని అభ్యర్థుల నుండి సైతం ఒక్కో అభ్యర్థికి గానూ 70వేల నుండి 1లక్ష రూపాయల మేర డిమాండ్ చేస్తూ, మంత్రి అతనిపై పెట్టిన నమ్మకాన్ని క్యాష్ చేసుకుంటున్నాడని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికారపార్టీ అభ్యర్థిని సునాయాసంగా గెలిపించిన మంత్రికి మచ్చ తెచ్చేలా వ్యవహారిస్తూ, గెలుపోటములతో సంబంధం లేకుండా ధనార్జనే ధ్యేయంగా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నాడని, ఎన్నికల భాద్యతలను భుజాలపై వేసుకొని పార్టీ గెలుపు కోసం నిస్వార్థంగా కృషి చేసే నాయకులు మండలంలో ఉన్నప్పటికీ కనీస ఓటు బ్యాంకు లేని నాయకుడికి ఎన్నికల భాద్యతలు మంత్రి అప్పగించడంపై సర్వత్రా విమర్శలు వెళ్ళువెత్తుతుండగా, పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ఆశావాహులను గుర్తించి వారికి, ప్రజాధరణ ఉన్న నేతలకు మాత్రమే అవకాశం ఇవ్వాలని, సర్పంచ్ అభ్యర్థుల ఎంపికలో చేతివాటం ప్రదర్శిస్తున్న అట్టి బడా నేతపై తగు చర్యలు తీసుకొని, అభ్యర్థుల ఎంపికలో మంత్రి ప్రత్యేక దృష్టి సారించి కార్యకర్తలకు సరైన న్యాయం చేయాలని ఆశావాహులు కోరుతున్నారు.

# బడి తోట.. ఆరోగ్యానికి బాట






- తాజా కూరగాయలు, ఆకుకూరలతో భోజనం
- సేంద్రియ పద్ధతిలో సాగు
- పిల్లలకు ఆహారపు అలవాట్ల పట్ల అవగాహన కల్పించడం.
- దన్నూరు బి ప్రాథమిక పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు.
- పాఠశాల పరిసరాల ఆవరణలో పచ్చని చెట్లు.

**బోథ్, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** సేంద్రీయ పద్ధతిలో సాగుచేసిన తాజా కూరగాయలు, ఆకుకూరలతో ప్రాథమిక పాఠశాల పిల్లలకు పౌష్టిక ఆహారంతో కూడిన పోషకాలను అందించాలనే సంకల్పం. మండలంలోని దన్నూరు బి ప్రాథమిక పాఠశాలలో కిచెన్ గార్డెన్ బడి తోటను నిర్వహిస్తున్నట్లుగా ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి పిల్లలకు ఆహారపు అలవాటులను గూర్చి తెలియజేయడం, అంతేకాకుండా మధ్యాహ్న భోజనం సమయంలో పోషకాలతో కూడిన తాజా కూరగాయలు ఆకుకూరలతో పౌష్టిక ఆహారం పిల్లలకు అందించడం వల్ల ఆరోగ్యవంతులుగా తయారవుతారని తెలిపారు. ముఖ్యంగా చిన్నప్పటినుంచి పిల్లలకు పరిసరాలను ఎలా అందంగా ఉంచుకోవాలో అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. మరోవైపుగా పాఠశాల పరిసరాల లో పచ్చని చెట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.మెరుగైన బోధనను అందించడంతో పాటు పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్‌కు గ్రామస్థులు అభినందనలు తెలుపుతున్నారు.

# మత్స్యకారులు మత్స్య సంపదపై దృష్టి సాధించాలి





### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 3 ,( ప్రజాజ్యోతి ):** మత్స్యకారులు మత్స్య సంపద పెంపు పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం సాయంత్రం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్ గ్రామంలోని చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్స్యకారులు మత్స్య సంపద వల్ల ఆర్థికంగా బలపడవచ్చు అని అన్నారు. విడుదల చేసిన చేప పిల్లలు, సరైన సైజుకు రాగానే, చేపలను పట్టి విక్రయించి లాభాలు పొందాలని ఆశించారు. ఈ చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఏడి ఫిషరీస్ రాజనర్సయ్య, తాసిల్దార్ ప్రభాకర్, మత్స్యకారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరమార్శ

**ఖానాపూర్ రూరల్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలం సుర్జాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు పన్నెల వెంకట్రాములు ఇటీవలవిద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందగా బుధవారం ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ భూక్యా జాన్సన్ నాయక్ కుటుంబసభ్యులకు పరామర్శించి మనోధైర్యం కల్పించారు వెంట మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## బీఆర్ఎస్ నాయకులు బీజేపీ లో చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

**నిర్మల్, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):** నర్సాపూర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రావుల నర్సయ్య, మంత్రి ప్రవీణ్ లు ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, జిల్లా కార్యదర్శి అర్జున్, మండల నాయకులు మహిపాల్, సాయన్న, రమేష్, గణేష్, ముత్యం తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.





## గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించకపోతే ఆందోళన చేస్తాం

### వ్యవస్థాపక అధ్యక్షులు దోనికని కృష్ణ

**ఖానాపూర్ డిసెంబర్ 3( ప్రజా జ్యోతి )** గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ఎన్ఆర్ఐ పాలసీ సాధనే ధ్యేయంగా దుబాయ్ వేదికగా జి డబ్ల్యు ఏసి కార్యవర్గ సమావేశం గల్ఫ్ కార్మిక సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు దొరికిన కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు భవిష్యత్ కార్యాచరణపై దీర్ఘంగా చర్చించి కనక గత అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న గల్ఫ్ కార్మికుల ఎన్ఆర్ఐ పాలసీ అమలు చేస్తామని ప్రత్యేకంగా 500 కోట్లు మంజూరు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు ఎన్ఆర్ఐ పాలసీ గల్ఫ్ బోర్డు సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని ప్రకటించాము. వచ్చే బడ్జెట్ లో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం నిధుల కేటాయించకుంటే అవసరమైతే "ఆమరణ నిరాహార దీక్ష" చేస్తామని కార్మికులు ప్రకటించారు

## సీఎం వ్యాఖ్యలకు ఖానాపూర్లో బిజెపి శ్రేణిలో నిరసన

**ఖానాపూర్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌక్ లో సీఎం హిందువులకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల పట్ల నిరసన వ్యక్తం చేశారు బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం కార్యక్రమాన్ని ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకొని విఫలం చేశారు పోలీసులకు నిరసనగా బిజెపి కార్యకర్తలు నినాదాలు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువులు, హిందూ దేవుళ్ళపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బిజెపి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేవలం ముస్లిం పార్టీ అని ముఖ్యమంత్రి పేర్కొనడం ఆయన విజ్ఞతకే చెల్లిందన్నారు. హిందువులను, హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడితే తెలంగాణలో పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండవేణి రమేష్, జెట్టి సురేందర్, నాయకులు రాపెల్లి రవీందర్,దుర్గి అజయ్,అన్నపెన్న శేఖర్, సాయి,పంబల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# బీజేపీ లో భారీగా చేరికలు

**ఎన్నికల వేళ కాషాయం వైపే మొగ్గు**

**నిర్మల్, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి):** నిర్మల్ రూరల్ మండలం ముక్తాపూర్ గ్రామ తాజామాజీ వార్డు మెంబర్ ఆరే సురేష్ తో పాటు 50 మంది కి పైగా గంగపుత్ర సంఘ సభ్యులు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అదుముల్ల గంగన్న, గ్రామ సర్పంచ్ అభ్యర్థి అదుముల్ల శ్రీధర్, పట్టణ తాజా మాజీ కౌన్సిలర్ శంకర్ పతి, సీనియర్



నాయకులు సయ్యద్, వార్డు మెంబర్లు గజ్జల కృష్ణ, బొమ్మన రాజు, వంజరి శేఖర్, రామిల్లి చిరంజీవి, మరియు గ్రామ పెద్దలు రాజేందర్ రెడ్డి, హర్షద్, లక్ష్మారెడ్డి, పుట్టి పోసులు, తోకల భూమేష్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఖాతాలో మరో నాలుగు గ్రామ పంచాయతీలు

**అభినందించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి**

**ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్**

**సిరికొండ, డిసెంబర్ 3,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని మరో నాలుగు గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ ఖాతాలో చేరాయి. ఆ గ్రా మ పంచాయతీ ల సర్పంచ్ లు కాంగ్రెస్ ఖాతాలో చేరిపోయా రు. సిరికొండ మండలంలోని నేరడిగొండ (జి), జెండాగూడ, నారాయణపూర్, కుంటగూడ 4 గ్రామ పంచాయతీలకు ఏక గ్రీవ ఎన్నికలు జరిగాయి. ఈ పంచాయతీ లకు చెందిన స ర్పంచ్ లు, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ గూటికి వెల్లడం తో ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు పొద్దు టూరు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహి ర్ బిన్ హందాన్ ప్రత్యేకంగా అ భి నందించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అధి కార పార్టీ తోనే గ్రామ పంచా యతీలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ అన్నా రు. నేరడిగొండ (జి) సర్పంచ్ గా పెందుర్ వందన గుణవంత్ రావు, ఉప సర్పంచ్ గా ఆత్రం చంద్రభాన్, జెండా గూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా సి డాం దేవు బై, ఉప సర్పంచ్ గా ఆత్రం బీర్ సావ్, నారాయణ పూర్ సర్పంచ్ గా చిక్రం విమల బై పండు, ఉప సర్పంచ్ గా అ ర్క సూర్యబాన్, కుంట గూడ సర్పంచ్ గా కుమ్రాం మీరా భా య్ యాదవ్ రావు, ఉప స ర్పంచ్ చిక్రం పరమేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బు ధవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు నేర డిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యా లయనికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్



బిన్ హందాన్, ఆదిలా బాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ అ డ్డి భోజరెడ్డి, బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు, సన్మానించా రు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. బోథ్ నియోజక వర్గం ఇంచార్జీ ఆడే గజేందర్ మాట్లాడుతూ "గ్రామ ప్రజల న మ్మకాన్ని నిలబెట్టుకుంటామని, గ్రామ అభివృద్ధిని మరింత వేగ వంతం చేసేందుకు అందరం క లిసి పనిచేద్దాం" అని తెలిపా రు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రా మ పంచాయతీలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఆడే గ జేందర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆ దిలాబాద్ జిల్లా డిసిసిబి చైర్మ న్ అడ్డి భోజారెడ్డి, సీనియర్ నాయకులు షేక్ ఇమామ్, మ డావి తెలంగరావు, నైతం ధర్మ మహాజన్, ఆత్రం దిలీప్ పటే ల్, చిక్రంపుణె రావు దేవరి, నైతం రాము మహాజన్, పెం దుర్ మహాదు దేవరి, సిడం జైవంత్ రావు, షెడ్మకి యశ్వం త్ రావు, చిక్రం మాన్కు, ఉయి కే సాము, పెందుర్ యాదవ్ రా వు, ఉయికే దేవరావు, మాజీ సర్పంచ్ సిరికొండ గెడం దత్తు, కుమ్రాం యాదవ్ రావు, మడా వి ఈశ్వర్, చిక్రంరాము,ఆత్రం శాంత భాయ్ ఉన్నారు.

# జాతీయ రహదారిపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 3 ,( ప్రజాజ్యోతి ):** జిల్లా పరిధిలో జాతీయ రహదారుల్లో ఏర్పడ్డ గుంతలను వెంటనే పూడ్చివేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రహదారుల మరమ్మత్తులపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వర్షాకాలం కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జిల్లా పరిధిలో పలు రహదారులు దెబ్బతిన్నాయని, వాటిని వెంటనే మరమ్మత్తులు చేయాలని తెలిపారు. జాతీయ రహదారులపై ఏర్పడ్డ గుంతలను త్వరితగతిన పూడ్చాలని పేర్కొన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని వివరించారు. ప్రజలు తమ నివాస ప్రాంతాలలో గాని, ఇతర ప్రాంతాలలో గాని రోడ్లపై




గుంతలు, దెబ్బతిన్న రోడ్లు గుర్తిస్తే వెంటనే తాము రూపొందించిన క్యూఆర్ కోడ్ ద్వారా, ఆయా రోడ్లకు సంబంధించిన ఫోటోలను వివరాలతో సహా పంపాలని చెప్పారు. రోడ్ల మరమ్మతుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని వివరించారు. రోడ్ల మరమ్మత్తుల ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణాను అందుబాటులోకి తీసుకు రాగలుగుతామని చెప్పారు. దీని ద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జాతీయ రహదారి సంస్థ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు సుభాష్ బాబు, మల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి

**అదనపు కలెక్టర్ శ్యామల దేవి**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 3,( ప్రజా జ్యోతి):** దివ్యంగుల్లో లోపాలను ఎత్తి చూపకుండా వారిలో ఆత్మ వి శ్వాసాన్ని నింపి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సాహం అం దించాలని అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నారు. బుధ వారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వ హించిన అంతర్జాతీయ ది వ్యాంగుల దినోత్సవ వేడుకల కు ఆమె ముఖ్య అతిథిగా హా జరై జ్యోతి ప్రజ్వలన చేసి కా ర్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా చిన్నారులకు కేక్ కట్ చేసి తీనిపించారు. ది వ్యాంగులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశే షంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యంగులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీ సుకుంటుందని, వారిలోని లో పాలను ఎత్తి చూపకుండా సరై న మార్గంలో ప్రోత్సహిస్తే అద్భు త్రాలు సృష్టిస్తారని అన్నారు. ఇటివల కట్ట సింహాచలం అనే అంధ దివ్యంగుడు ఐఏఎస్ సా ధించిన విషయాన్నీ గుర్తు చే స్తూ, ఆయనను ఆదర్శంగా తీ సుకుంటూ దివ్యంగులు ఉన్న తంగా రాణించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్క, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, డిప్యూటి డీఎంహెచ్ఓ డాక్టర్ సాధన, అధికారులు, దివ్యంగు లు, తదితరులు పాల్గొన్నారు.


# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి

**అదనపు కలెక్టర్ శ్యామల దేవి**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 3,( ప్రజా జ్యోతి):** దివ్యంగుల్లో లోపాలను ఎత్తి చూపకుండా వారిలో ఆత్మ వి శ్వాసాన్ని నింపి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సాహం అం దించాలని అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నారు. బుధ వారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వ హించిన అంతర్జాతీయ ది వ్యాంగుల దినోత్సవ వేడుకల కు ఆమె ముఖ్య అతిథిగా హా జరై జ్యోతి ప్రజ్వలన చేసి కా ర్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా చిన్నారులకు కేక్ కట్ చేసి తీనిపించారు. ది వ్యాంగులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశే షంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యంగులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీ సుకుంటుందని, వారిలోని లో పాలను ఎత్తి చూపకుండా సరై న మార్గంలో ప్రోత్సహిస్తే అద్భు త్రాలు సృష్టిస్తారని అన్నారు. ఇటివల కట్ట సింహాచలం అనే అంధ దివ్యంగుడు ఐఏఎస్ సా ధించిన విషయాన్నీ గుర్తు చే స్తూ, ఆయనను ఆదర్శంగా తీ సుకుంటూ దివ్యంగులు ఉన్న తంగా రాణించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్క, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, డిప్యూటి డీఎంహెచ్ఓ డాక్టర్ సాధన, అధికారులు, దివ్యంగు లు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం వ్యాఖ్యలకు ఖానాపూర్లో బిజెపి శ్రేణిలో నిరసన

**ఖానాపూర్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌక్ లో సీఎం హిందువులకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల పట్ల నిరసన వ్యక్తం చేశారు బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం కార్యక్రమాన్ని ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకొని విఫలం చేశారు పోలీసులకు నిరసనగా బిజెపి కార్యకర్తలు నినాదాలు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువులు, హిందూ దేవుళ్ళపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బిజెపి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేవలం ముస్లిం పార్టీ అని ముఖ్యమంత్రి పేర్కొనడం ఆయన విజ్ఞతకే చెల్లిందన్నారు. హిందువులను, హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడితే తెలంగాణలో పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండవేణి రమేష్, జెట్టి సురేందర్, నాయకులు రాపెల్లి రవీందర్,దుర్గి అజయ్,అన్నపెన్న శేఖర్, సాయి,పంబల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక డ్రైవ్ ద్వారా పట్టణంలో రోడ్ల మరమ్మత్తు

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 3 ,( ప్రజాజ్యోతి:** ప్రత్యేక డ్రైవ్ ద్వారా నిర్మల్ పట్టణంలో రోడ్లకు మరమ్మత్తులు చేపడతామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. వర్షాకాలం భారీ వర్షాలు వరదల వల్ల రోడ్లు దెబ్బతిన్నాయని, దెబ్బతిన్న రోడ్లు అన్నింటికీ మరమ్మత్తులు పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటికే రోడ్ల మరమ్మతులకు సంబంధించి దెబ్బతిన్న రోడ్లను అధికారులు గుర్తించారని తెలిపారు. పట్టణ ప్రజలు ఎవరైనా తమ ప్రాంతంలో రోడ్లపై గుంతలు ఉన్నట్లయితే, తాము ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా రోడ్లపై ఉన్న గుంతల ఫోటోలు వివరాలు నమోదు చేస్తే, అధికారులు ఆ రోడ్లకు మరమ్మత్తులు చేపడతామని కలెక్టర్ చెప్పారు. కాబట్టి ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో రోడ్లపై ఉన్న గుంతల వివరాలను తెలియజేయాలని కోరారు.




# దివ్యాంగులు తమ అన్ని హక్కులను పొందాలి





**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 3 ,( ప్రజాజ్యోతి:** దివ్యాంగులు తమకు ఉన్న హక్కులన్నింటినీ పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం కొరకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దివ్యాంగులకు ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ప్రవేశాలలో రిజర్వేషన్లను ఉపయోగించుకోవాలన్నారు. అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలన్నారు. జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాయితీ రుణాలు పొంది వ్యాపారాలలో రాణించాలని వివరించారు. జిల్లాలోని అన్ని కార్యాలయాలలో దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉండేలా అన్ని వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా భవిత కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లాలో ఇప్పటికే 10 భవిత కేంద్రాలను అత్యంత ఆధునీకంగా నిర్వహిస్తున్నామని, మున్ముందు మరిన్ని భవిత కేంద్రాలను ఆధునీకరించడంతోపాటు, ఫిజియోథెరపిస్ట్ లను అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. అర్హులైన దివ్యాంగులకు యుడిఐడి కార్డులను అందిస్తున్నట్లు వివరించారు. దివ్యాంగుల హక్కుల గురించి అవగాహన కలిగేలా న్యాయ నిపుణులు, ఎన్జీవోలతో కలిసి ప్రత్యేక వర్క్ షాప్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించేలా చర్యలు చేపడతామని తెలిపారు. దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని, దివ్యాంగులకు ఇటీవలి నిర్వహించిన క్రీడ పోటీలలో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పలువురు దివ్యాంగులు కలెక్టర్, అధికారులను శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, దివ్యాంగులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ప్రజా పాలన అందిస్తుంది





**సీఎం ఆదిలాబాద్ పర్యటనను విజయవంతం చేయండి**

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 3, (ప్రజా జ్యోతి):** గత పదేళ్ల పరిపాలన లో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలసం క్షేమాన్ని పట్టించుకోలేదని, త మ ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ, సన్నబియ్యం , నిరు ద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉచిత కరెంట్, 500లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం ఇలా ఎన్నొ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ స లహాదారు సుదర్శన్ రెడ్డి అ న్నారు. బుధవారం పట్టణం లోని ఇందిరా ప్రియదర్శిని స్టే డియంలో జరుగుతున్న ఏర్పా ట్లను ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రే ణులతో కలిసి పరిశీ లించాశ రు. అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడారు. నేడు గురువారం సీయం ఆదిలాబాతద్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రెండేళ్ళ ప్రజా పాలన లో ప్రభుత్వం చేసిన మంచి పనులకు గుర్తుగా ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు.ఆదిలాబాద్ మున్సిపల్ అభివృద్ధికి 18కోట్లు ఇచ్చినట్టు తెలిపారు.ఇంకా 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసామన్నారు.కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు.గత ప్రభుత్వం దొడ్డు బియ్య మిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో ప్రభుత్వం సొంతింటి కల నిజం చేసిందన్నారు. ఆదిలాబాద్ అభివృద్ధికి మరిన్ని అవసరాలు రెండోదశలో తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.విద్యుత్ సబ్ స్టేషన్లు కూడా తొందరల్లోనే పూర్తవుతున్నాయన్నారు. ఎన్నికల నియమావళి కారణంగా ఇంకా కొన్ని అభివృద్ధి పనులను వాయిదా వేసుకున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తూ వారి ఆర్థిక పురోగతికి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.డిసెంబర్ 8,9 తేదీలలో హైదరాబాల్ లో సదస్సు జరుతుందన్నారు. యువతకు అనేక రంగాల్లో శిక్షణ అందిస్తామన్నారు.ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. అనంతరం అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సీయం రేవంత్ రెడ్డి కు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ ,డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ , ఆదిలాబాద్ ,బోథ్ , ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇంచార్జిలు కంది శ్రీనివాస రెడ్డి , ఆడె గజేందర్,శ్యాంనాయక్ , డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపూరావు,మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, గండ్రత్ సుజాత, అల్లూరి సంజీవ్ రెడ్డి, బోరంచు శ్రీకాంత్ రెడ్డి,లోక ప్రవీణ్ రెడ్డి , మునిగెల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు మూడంచెల భద్రత

బుదవారం స్థా నిక ఎస్టియు భవన్ లో ఏర్పా టు చేసిన సిబ్బంది సమావేశం లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప ర్యటనకు మూడంచల భద్ర తను ఏర్పాటు చేయడం జరి గిందని, 700 మంది పోలీసు సి బ్బందితో పటిష్ట బందోబస్తు చ ర్యలు చేపడుతున్నట్లు తెలిపా రు. ఎలాంటి ఆ నాలోచన సం ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సమావేశాన్ని పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. సి బ్బంది ప్రతి ఒక్కరు ఎవరికి కే టాయించిన విధులలో వారు సక్రమంగా నిర్వహిస్తూ, అప్రమ త్తంగా ఉండాలని సూచించా రు. బందోబస్తు మొత్తాన్ని 9 సె క్టార్లుగా విభజించి బందోబస్తు ను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ముఖ్య అతిథి హెలి ప్యాడ్, కాన్వాయ్, కాన్వాయ్ లో బందోబస్తు, రూట్ బందో బస్తు, మీటింగ్ ప్లేస్, ఎంట్రీ పాయింట్స్, ఎగ్జిట్ పాయింట్స్, పార్కింగ్, ట్రాఫిక్, బాంబు స్క్వాడ్ బృందాలు అన్నింటితో 700 మంది పోలీసు సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా పార్కిం గ్ విషయంలో టూవీలర్ పా ర్కింగ్ రామ్ లీలా మైదానం, స్థానిక సైన్స్ డిగ్రీ కళాశాల, ఆ టోలు కార్ల పార్కింగ్ ప్రదేశం డైట్ కళాశాల మైదానం, భారీ వాహనాలకు బస్సులకు తిరు మల పెట్రోల్ బంక్ ఎదురు నుండి మావల పోలీస్ స్టేషన్ మీదుగా స్థానిక తెలంగాణ ట్రై బల్



రెసిడెన్షియల్ బాయ్స్ కళాశాలలో పార్కింగ్ చేయాలని తెలిపారు. నేటి రోజు పట్ట ణంలో ట్రాఫిక్ డైవర్షన్స్ ఉండ నున్నట్లు అంకోలి, తంతోలి గ్రా మ ప్రజలు కెఆర్కె కాలనీ, మావల పోలీస్ స్టేషన్ మీదుగా పట్టణంలోనికి చేరుకోవాలని, ఆర్ ఆర్ నగర్ హ్యాండీ క్యాప్ కాలనీ ప్రజలు మావల పోలీస్ స్టేషన్ మీదుగా పట్టణంలోనికి చేరుకోవాలని తెలిపారు. ఇద్ద రు అదనపు ఎస్పీలు, ఏడుగు రు డిఎస్పీలు, 20 మంది సీఐలు, 50 మంది ఎస్ఐలు, 350 మంది కానిస్టేబుల్స్, 60 మంది మహిళా సిబ్బంది,40 స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బందిచే సా యుధ పోలీసు సిబ్బందిచే బం దోబస్తును ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా పూర్తి చర్యలు చేపట్టినట్టు తెలి పారు. ఈ కార్యక్రమంలో అద నపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీ ఎస్, బి సురేందర్ రావు, ఏఎ స్పి పి మౌనిక ఐపిఎస్, డీఎస్పీ లు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమంపై ప్రభు త్వం ప్రత్యేక చర్యలు



ఉట్నూర్ సమగ్ర గిరిజనాభి వృ ద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యు వరాజ్ మర్మాట్



**ఉట్నూరు, డిసెంబర్ 3, (ప్రజా జ్యోతి )** దివ్యాంగుల సంక్షేమం కోసం ప్ర భుత్వం ప్రత్యేక చర్యలు తీసు కుంటుందని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. ప్రపంచ దివ్యాంగు ల దినోత్సవం పురస్కరించు కొ ని ఉట్నూర్ లోని వికాసం ప్ర త్యేక పాఠశాల ఆధ్వర్యంలో కొమురం భీమ్ కాంప్లెక్స్ లో నిర్వహించిన వేడుకలకు హాజ రయ్యారు. ఈ సందర్భంగా ప్రా జెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షే మం కోసం అనేక కార్యక్రమా లు చేపడుతుందని తెలిపారు. దివ్యాంగుల అవసరాలదృష్ట్యా వారికి కావలసిన సహాయ ఉపకరణాలు, దివ్యంగ పిల్లలకు కావలసిన సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కొరకు ఉపాధ్యాయులను నియమించి మంచి బోధన అందించే విధంగా చర్యలు తీసు కోవడంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు కృషి చేస్తామని తెలి పారు. వికాసం ప్రత్యేక పాఠ శాలను 10వ తరగతి వరకు ఆధునికరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డి.డి. అంబాజీ జాదవ్,ఉ ట్నూర్ ఎటిడిఓ సదానందం, ఆదిలాబాద్ టిడిఓ నిహారిక, బోథ్ ఎటిడిఓ, ఎసిఎం ఓజగన్, ఐటీడీఏ బి.ఈడి. కళాశాల ప్రిన్సిపాల్ రాథోడ్ మాణిక్ రావు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, వికాసం ప్రత్యేక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ వికాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం

**మామడ డిసెంబర్ 4 ( ప్రజా జ్యోతి):** మామడ మండలం లోని గ్రామంలో సర్పంచ్ అభ్యర్థుల గుర్తులు ఖరారు కావడంతో నిర్మల్ జిల్లా బిజెపి సభ్యులు కొండ్ర రాజు సర్పంచ్ అభ్యర్థులకు బీజేపీ గెలుపే లక్ష్యం గా ప్రతి ఒక్క సర్పంచ్ అభ్యర్థి , వార్డు మెంబర్లు పనిచేయాలని సూచించారు "ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపి గెలుపుకు కేరఫ్ అడ్రస్" అని ఈ సందర్భంగా కొండ్ర రాజు తెలియజేశారు గ్రామ పంచాయతీల అభివృద్ధి కేవలం కేంద్ర నిధుల ద్వారానే సాధ్యమని, అందుకు బీజేపీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కొండ్ర రాజు తెలియజేశారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బీజేపీని బలపరచాలని" పొన్కల్



గ్రామ బీజేపీ సర్పంచ్ అభ్యర్థి కొండ్ర భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ప్రతి ఒక్కరూ బిజెపి నియమించిన అభ్యర్థులను గెలిపించాలని బరి మెజార్టీతో గెలిపించాలని కొండ్ర రాజు ప్రజలకు తెలియజేశారు. మన గ్రామం రేపటి మార్పు అనే అంశంపై ప్రచారాన్ని నేటి నుంచి నిర్వహించబోతున్నామని తెలియజేశారు



# మేడం పెల్లి సర్పంచ్‌గా రాజు నాయక్ ఏకగ్రీవం

**ఖానాపూర్ రూరల్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలోని మేడంపల్లి గిరిజన గ్రామ సర్పంచ్ గా గూగులవత్ రాజు నాయక్ ఎన్నికయ్యారు గత వారం క్రితమే నామినేషన్ల సందర్భంగా గ్రామస్తులంతా ఏకమై గుగ్లావత్ రాజు నాయక్ ను ఏకగ్రీవం చేయగా ఒకే నామినేషన్ పడింది బుధవారం విత్ డ్రా వల్ల ఒకే అభ్యర్థి ఉండడంతో రాజు నాయక్ ఏకగ్రీవమైనారు

## పాత తర్లపాడు గ్రామంలో సర్పంచ్ పడగల మల్లారెడ్డి సహా 4గురు వార్డు మెంబర్లు ఏకగ్రీవం



**ఖానాపూర్ రూరల్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని పాత తర్లపాడులో సర్పంచ్ గా పడిగేల మల్లారెడ్డి, వార్డు సభ్యులుగా సాయిరాం, సోమిరెడ్డి లక్ష్మి, కుమురం మంతు, ఎడ్ల గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు బుధవారం నామినేషన్ల ఉపసంహరణ చివరిరోజైె నందున సర్పంచ్ గా ఒకే నామినేషన్ వార్డు సభ్యులుగా నలుగురు ఒక్కొక్కరే ఉండడం వల్ల ఏకగ్రీవం అయింది

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

-ఎంఈఓ మహి మూద్ హుస్సేన్

**బోథ్, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారీ మహిమూద్ హుస్సేన్ కాంప్లెక్స్ హెచ్ఎం నర్సయ్య హాజరయ్యారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ స్టీఫెన్ హాకింగ్ ల చిత్రపటాలకు పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మహిమూద్ హుస్సేన్ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని మనో ధైర్యాన్ని ఇచ్చారు. ముఖ్యంగా దివ్యాంగులకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఇతర బెనిఫిట్స్ గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులను ప్రధానం చేశారు. కాంప్లెక్స్ హెచ్ ఎం నరసయ్య మాట్లాడుతూ దివ్యాంగుల అన్నింటిలో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హెచ్ఎం నరసింహదాసు, ఆర్ టి వి ప్రసాద్ ,ఉపాధ్యాయురాలు వీణ మత్రత్, ఫిజియోథెపిస్ట్ వినోద్ కుమార్ , సి ఆర్ పి. రమేష్ , దత్తురాం, ఐ ఈ ఆర్ పి జె. భూమన్న ఎం. భూమన్న తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సిరికొండలో ఎన్నికల గుర్తుల గందరగోళం

**ఎంపీడీవో కార్యాలయంలో రగడ**

**ఎన్నికల గుర్తులు కేటాయింపు లో నిబంధనలు పాటించలేదని ఆందోళన**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 3,( ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో సర్పంచు అభ్యర్థులకు కేటాయించిన గు ర్తులలో పెద్ద ఎత్తున గందరగో ళం జరిగింది. దీంతో వివిధ పా ర్టీల నాయకులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఎన్నికల అధికారులు అభ్యర్థులకు కే టాయించవలసిన గుర్తులను తారుమారు చేశారు. ఎన్నికల కమీషన్ చూపించిన నిబంధ నలను ప్రకారం గుర్తులను కేటా యించకుండా ఇష్టాను సారం గా కేటాయించడం వల్ల గుర్తు లు తారుమారయ్యాయి. దీం తో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి 10.30 గంటల వరకు ఆందో ళన వ్యక్తం చేశారు. సమయా నికి ఎంపీడీవో కార్యాలయానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చే రుకున్నారు. ముట్టడించి పెద్ద ఎత్తున అధికారులను నీలదీశా రు. దీంతో మరోసారి ఎన్నికల నిబంధనల ప్రకారం గుర్తులను మళ్లీ కేటాయించి ప్రకటించా రు. మొదట అధికారులు అ భ్యర్థులకు ఇవ్వవలసిన గురు తులను పేర్ల ప్రకారం కేటాయిం చారు. అయితే ఇక్కడే అధి కారులు పెద్ద తప్పిదం చేయ డం వల్ల నాయకులు నిలదీయ డంతో మళ్లీ ఇంటి పేరు (సర్నే మ్) తో కలుపుకొని గుర్తులను కేటాయించి ప్రకటించారు. అ యినప్పటికీ గుర్తులను మళ్లీ ఎందుకు మార్చారు అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం పీడీవో కార్యాలయం ముట్ట డించి నిలదీశారు. మొదట ప్ర కటించిన గుర్తులే ఉండాలని డిమాండ్ చేశారు. మొదట కే టాయించిన గుర్తులు తప్పుగా జరిగాయని, అవి వాస్తవం కా వని మళ్లీ వాటిని సవరించి అ భ్యర్థుల ఇంటిపేర్ల ప్రకారం గు ర్తులు కేటాయించడం జరిగిం దని ఎంపీడీవో పార్టీల నాయ కులకు సూచించారు ఈమేరకు రెండవసారి కేటాయించిన గు ర్తుల నివేదికను జిల్లా అధికా రులకు చేరవేసినట్లు ఎంపీడీ వో తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత**

**మంచిర్యాల ,03,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** జిల్లాలోని వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, అదేవిధంగా ఈ నెలలో జరుగే సర్పంచ్ ఎన్నికలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఫస్ట్ ఎయిడ్ , మందులతో ఆయా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత అన్నారు .వైద్యాధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు . జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాసిపేట్, ముత్యం పెల్లి ఆరోగ్య ఉపకేంద్రాలను , ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రము ను ఆకస్మికంగా సందర్శించారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాసిపేట పరిధిలోని సోనుగూడ గ్రామంలో జరిగిన మాతృ శిశు మరణముల పైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష చేసి తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు . సోను కూడా గ్రామానికి చెందిన అనురాధ మాతృ మరణాన్ని సమీక్ష చేశారు . ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడడం, అదేవిధంగా ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది వైద్యాధికారితో మాట్లాడి గర్భవతి మరణం పైన వివరాలను సేకరించారు . ఈ సంఘటన లో ప్రోగ్రాం ఆఫీసర్ ద్వారా మాతృ మరణము, శిశు మరణం పైన ఆడిట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మరణం పైన ఆరోగ్య కార్యకర్తలు అందించిన వైద్య సేవలు, అదేవిధంగా ఆసుపత్రిలో అందించిన వైద్య సేవల పైన కూడా సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ముత్యం పెల్లి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రమును సందర్శించి ఆరోగ్య కార్యకర్తలకు ఆదేశాలు ఇచ్చారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజువారి వివరాలను నమోదు చేయడము, ఓపి సేవలను సక్రమంగా రికార్డు చేయడము, అదేవిధంగా రోగులను ఉంచుకొనడం, వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా కోల్డ్ చైన్ ఉంచడం, సరైన సమయంలో సరైన మోతాదులో టీకాలు ఇప్పించడం, టీకాల పైన అవగాహన కలిగించాలని అన్నారు . ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రోగుల పరీక్షలను తెలంగాణ డైగ్నొస్టిక్స్ కు ఎన్ని పంపించారు, చూడడం జరిగినది, అదేవిధంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, అసంక్ర మణ వ్యాధులు, 30 సంవత్సరముల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడము,వ్యాధి గ్రస్తులను గుర్తించడం, బిపి ,షుగర్, క్యాన్సర్లను గుర్తించి చికిత్సలను అందించడం అవగాహన కలిగించడం చేయాలన్నారు . మారుమూల గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా పైన అవగాహన కలిగించాలన్నారు . ముత్యం పెల్లి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రమును సందర్శించి అక్కడ జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు . వ్యాక్సి నేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి బుధవారము ఉపకేంద్రంలో చేసే వారి వివరాలను దగ్గర ఉంచుకోవాలని ఆశా కార్యకర్తల ద్వారా వారందరికీ ముందు గానే తెలియజేసి వ్యాక్సిన్ ఇవ్వాలని మాతా శిశు సంరక్షణ కార్డులో వివరాలు నమోదు చేయాలని ఆన్లైన్ పోర్టల్లో వివరాలు నమోదు చేయాలన్నారు . ముఖ్యంగా సాధారణ ప్రసవాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని, వాటి గురించి అవగాహన కలిగించాలని 108 అంబులెన్స్ అత్యవసర సర్వీసులను ఉపయోగించుకోవాలని, తల్లులతో మాట్లాడేటప్పుడు లింగ నిర్ధారణ పరీక్షల పైన ఆడబిడ్డ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా చెప్పాలని ఆదేశించినారు ముఖ్యంగా మానసిక ఆరోగ్యం పైన గ్రామాలలో అవగాహన కలిగిస్తు ముందుకెళ్లాలన్నారు . ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దివ్య, సుప్రవేజర్లు శ్రీమతి ఆర్ఎస్ పద్మ, డిపిహెచ్ఎల్ శ్రీమతి వసుమతి, సుప్రవైజర్ ఆశ, ఆరోగ్య కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు





# వృద్ధురాలిని రక్షించిన పోలీసులు

**బాసర డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** బాసర గోదావరి నదిలో ఆత్మహత్యకు ప్రయత్నించిన వృద్ధురాలిని బుధవారం పోలీసులు కాపాడారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన గంగమని కుటుంబంలోని సమస్యల కారణంగా నదిలో దూకి ఆత్మహత్య యత్నిస్తుండగా విధుల్లో ఉన్న పోలీసులు రక్షించి స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. పోలీస్ స్టేషన్లో సీఐ సాయికుమార్ కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించి వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. వృద్ధురాలిని రక్షించిన పోలీసులను స్థానికులు అభినందించారు.ద

# బాసర లో నామినేషన్ల పర్వం ప్రారంభం

**బాసర డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి) :** బాసర మండల పంచాయతీ ఎన్నికల నామినేషన్ మూడవ విడత ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. మండలంలోని 10 గ్రామపంచాయతీ ఉండగా, 90 వార్డులు ఉన్నాయి. బాసర,లబ్డి గ్రామానికి ఒక్కోటి చొప్పున నామినేషన్ దాఖలైనట్లు, వార్డు సభ్యులకు ఎవరు నామినేషన్ దాఖలు చేయలేదని ఎంపీడీవో దేవేందర్ రెడ్డి తెలిపారు.


# సీఎం రేవంత్ రెడ్డి సభను విజ యవంతం చేయండి

**ప్రభుత్వ సలహాదారుడు పి. సుదర్శన్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 3, (ప్రజా జ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో పలు అభి వృద్ధి పనులకు శంకుస్థాపన చేయ నున్నారని,అనంతరం జరిగే బహిరంగ సభకు జిల్లాలోని, అన్ని నియోజకవర్గల నుండి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి బహి రంగ సభను విజయవంతం చే యాలని ప్రభుత్వ సలహా దా రుడు పి. సుదర్శన్ రెడ్డి పిలు పునిచ్చారు. సీఎం పర్యటన నే పథ్యంలో బుదవారం ఆదిలా బాద్ లో కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడు తూ ఆదిలాబాద్ జిల్లాలో గ తంలో ఎన్నడూ లేని విధంగా డిసెంబర్ 3న అభివృద్ధి పను లు చేపట్టబోతున్నారని తెలి పారు. యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ శంకు స్థాపనతో పాటు పలు పనులకు శంకు స్థాపన కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో బహిరంగ సభ ఉంటుందని అత్యధిక సంఖ్యలో జనసమీ కరణ చేసి సభను విజయ వం తం చేయాలని కార్యకర్తలను కోరారు .ఈ సమావేశంలో రా ష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, డి సి సి బి చైర్మన్ అడ్డి బోజారెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపూరా వు, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చ శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్, బోథ్, ఆసిఫాబాద్ ఇంచార్జులు కంది శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజేం దర్, శ్యామ్ నాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖా న్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులు సంజీవ్ రెడ్డి, గంద్రత్ సుజాత, గణేష్ రెడ్డి, సంతోష్ రావు , దేరా కృష్ణ రెడ్డి, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్ర శేఖర్, మాజీ వైస్ ఎంపి పి అట్ల గోవర్ధన్ రెడ్డి, రహీం ఖా న్, రెండ్ల రాజన్న, ప్రవీణ్ రావుల, అలీమ్ ఖాన్, సమీ ఉల్లా ఖాన్, దినేష్ ,అక్షయ్ తదితరులు ఉన్నారు.

# ప్రారంభమైన నామినేషన్ల పర్వం



| S.no | Name of the Cluster | GPs included in the Cluster | Nominations received for Sarpanch | Sarpanch Nominations Enetered in Online | Nominations received for Ward Member | Ward Member Nominations Enetered in Online |
|---|---|---|---|---|---|---|
| 1 | Babera Thanda | Nigini | 0 | 0 | 0 | 0 |
| | | Kantegaon | 0 | 0 | 0 | 0 |
| | | Lambadi Thanda | 0 | 0 | 0 | 0 |
| | | Babera | 1 | 1 | 1 | 1 |
| | | Total | 1 | 1 | 1 | 1 |
| 2 | Marlapally | Chintaguda | 0 | 0 | 0 | 0 |
| | | Marlapally | 0 | 0 | 2 | 2 |
| | | Nakkalwada | 1 | 1 | 0 | 0 |
| | | Patnapur | 0 | 0 | 0 | 0 |
| | | Karathwada | 0 | 0 | 0 | 0 |
| | | Total | 1 | 1 | 2 | 2 |
| 3 | Boath | Boath | 0 | 0 | 10 | 10 |
| | | Total | 0 | 0 | 10 | 10 |
| 4 | Anduru | Anduru | 2 | 2 | 1 | 1 |
| | | Mandalboguda | 0 | 0 | 0 | 0 |
| | | Nagapur | 0 | 0 | 0 | 0 |
| | | Birlagondi | 1 | 1 | 0 | 0 |
| | | Total | 3 | 3 | 1 | 1 |
| 5 | Kuchlapur | Pippaldhari | 2 | 2 | 0 | 0 |
| | | Kuchlapur | 2 | 2 | 2 | 2 |
| | | Dhannur | 1 | 1 | 0 | 0 |
| | | Pochera | 3 | 3 | 1 | 1 |
| | | Total | 8 | 8 | 3 | 3 |
| 6 | Kowtha-B | Kowtha-B | 2 | 2 | 1 | 1 |
| | | Sangvi | 0 | 0 | 0 | 0 |
| | | Kangutta | 3 | 3 | 2 | 2 |
| | | Total | 5 | 5 | 3 | 3 |
| | | Grand Total | 18 | 18 | 20 | 20 |

2ND ORDINARY ELECTIONS TO THE GPS : 2025 NOMINATIONS RECEIVING DETAILS ON 03.12.2025

**బోథ్, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల వ్యాప్తంగా ఆరు కస్టర్ల పరిధిలో మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది.సర్పంచ్ స్థానానికి 18 వార్డు మెంబర్ స్థానాలకు 20 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లుగా ఎంపీ ఓ రాజ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అదిలాబాద్ జిల్లా సమస్యలు, యూనివర్సిటీ మంజూరు పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలి

**స్థానికులే జిల్లా స్థాయి అధికా రులుగా తిష్ట వేసి గత 10 సం లుగా అవినీతి, ఆక్రమాలకు పాల్పడుతున్న అధికారులను తక్షణమే జిల్లా నుండి బదిలీ చేయాలి**

**జిల్లా సమస్యల విజ్ఞప్తి కోసం**

**ఎమ్మార్పీఎస్ కు ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వాలి**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 3, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా అభివృద్ధి తో పా టు జిల్లాకు ప్రత్యేక యూనివ ర్సిటీ లపై లపై క్లారిటీ ఇవ్వాల ని ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షు డు ఆరెల్లి మల్లేష్ మాదిగ డి మాండ్ చేశారు. నేడు జిల్లా కేం ద్రంలో పలు అభివృద్ధి కార్యక్ర మాల పనుల శంకు స్థాపనలకై జిల్లా పర్యటనకు వస్తున్న రా ష్ట్ర ముఖ్య మంత్రి రాకను స్వా గతిస్తున్నామని, అదేవిధంగా ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా వెనుక బడిన అదిలాబాద్ జి ల్లాను తానే స్వయంగా దత్తత తీసుకుంటానని మాట ఇచ్చి అనేక సమస్యలను పరిష్కరి స్తానని చెప్పారని అన్నారు. జిల్లాలకు యూనివర్సిటీలు ఉన్నట్టే అదిలాబాద్ కూడా యూనివర్సిటీ ఉండాలని గ తంలో తానే స్వయంగా ప్రక టించారు కావున దాని పై స్ప ష్టత ఇవ్వాలని కోరారు. అది లాబాద్ జిల్లాలో జిల్లాస్థాయి డి పార్టెంట్లలో గత పది సంవ త్సరాలుగా నిబంధనలకు వి రుద్ధంగా స్థాని కులైన కింది స్థా యి అధికారులు జిల్లా స్థాయి ఉద్యోగులుగా కొనసాగుతూ అవినీతి అక్రమాలకు పాల్ప డుతూ జిల్లా అభివృద్ధిలో ఆ టంకంగా మారారని జిల్లా కలె క్టర్ కి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా చర్యలు లేవని, అలాగే వివిధ వార్త పత్రికల్లో కూడా పలుమా ర్లు స్థానిక అధికారులు దశా బ్దాలుగా తిష్ట వేశారని వార్తలు వచ్చిన పట్టింపు లేదని ఆయ న అన్నారు. ఇకనైనా రూల్స్ కు వ్యతిరేకంగా సుదీర్ఘంగా కా లం పాటు విధులు నిర్వహిస్తు న్నస్థానికులైన అధికార ఉద్యో గులను తక్షణమే జిల్లా నుండి బదిలీ చేయాలని ముఖ్యమం త్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మెజార్టీ గిరిజన ఆది వాసి, దళిత బహుజనులు క లిగి ఉండి అభివృద్ధికి నోచు కో కుండా వెనుక బాటుకు గురైన ఆదిలాబాద్ జిల్లా పై ప్రత్యేక మైన దృష్టి పెట్టి ఇక్కడ యువ తకు విద్య, ఉపాధి, పరిశ్రమల అవకాశా లు కల్పించే విధంగా ముఖ్య మంత్రి ప్రత్యేకమైన చొరవ తీసుకునే విధంగా చ ర్యలు చేపట్టాలని ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వం లో విజ్ఞప్తి చేశారు.



# మహిళల రక్షణ, భద్రత కోసం మఫ్టి లో షి టీమ్స్ నిఘా

- సోషల్ మీడియా మధ్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల ,03,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మహిళల రక్షణ, భద్రత కోసం మఫ్టి లో షి టీమ్స్ నిఘా ఉంటుందని సోషల్ మీడియా మధ్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం తెలిపారు .మహిళలు, యువతుల రక్షణ కోసమే షీటీం ఉందని, మహిళల రక్షణ, భద్రత పోలీసు బాధ్యత లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో షీ టీమ్స్ స్కూల్, కళాశాలలు, ఆఫీస్ లు ముగిసే సమయానికి స్కూల్స్, కళాశాల, బస్టాండ్ ప్రధాన కూడళ్ళ వద్ద ఎక్కువగా బాలికలు, మహిళలు ప్రయాణాలు చేసే సమయంలో వారిని ఏవైనా ఇబ్బందులు పెడుతున్నారా అని క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య సాధారణ జనాల వలె మఫ్టీ లో ఉంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పోలీసు కమిషనర్ తెలిపారు. మహిళల రక్షణ కోసమే షీటీం పని చేస్తుంద ని, కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో కేసు, గుడచ్, బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్య వచ్చినప్పుడు 100 కు డయల్ చేస్తే తక్షణమే స్పంది స్తామన్నారు. టీ సేఫ్ యాప్, మహిళల భద్రత, రక్షణ చర్యలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తున్నామని, షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, లేదా ఆన్లైన్ క్యూఆర్ కోడ్, వాట్సాప్ ద్వారా కూడా స్వీకరిస్తామన్నారు. ఎవరైనా వేధింపులు, అసభ్య ప్రవర్తన, మాట్లాడడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాలికలు, మహిళలు ఎక్కడ ఉన్న భద్రతగా ఉండటం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత. పోలీసు శాఖ మీకు అండగా ఉంటుందని, మీ భద్రత కోసం 24 గంటలు సిద్ధంగా ఉన్నాం, తప్పు చేస్తున్న వారి మీద చర్య తీసుకోవడానికి మీ సమాచారమే వారిపై చట్ట పరమైన చర్యలకు ఆధారం అన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700,



మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి , పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కు కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ గారు సూచించారు. నవంబర్,2025 నెలలో రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ వద్ద మొత్తం పిటిషన్లు 68 కగా పిటిషన్లలో 15 పిటిషన్లు రామగుండం షీ టీం వాట్సాప్ నంబర్ ద్వారా , ప్రత్యక్షంగా షీ టీమ్స్ రామగుండం (పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు) కార్యాలయాలకు ఇవ్వబడిన 53 అన్నారు .రెడ్ హ్యాండెడ్ పిటిషన్ లు కాగ ఈ 15 పిటిషన్లలో ఎఫ్ ఐ ఆర్ 04, పెట్టీకేసులు 04, కౌన్సిలింగ్ నిర్వహణ 02, హెచ్చరించి వదిలివేసినవి 05 అన్నారు . షీ టీమ్స్ పెద్దపల్లి మరియు మంచిర్యాల జిల్లాల్లో పబ్లిక్ ఉండే ప్రాంతాలు, పార్కులు, షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 60 మంది ఆకతాయిలను పట్టుకుని పెట్టీకేసులు నమోదు చేసి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి హెచ్చరించడం జరిగిందన్నారు .మొత్తం 53 రెడ్ హ్యాండెడ్ కేసుల్లో పెట్టీకేసులు 05, కౌన్సిలింగ్ 26, హెచ్చరించి వదిలివేసినవి 22 అని తెలిపారు . నవంబర్, 2025 లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో మంచిర్యాల జిల్లా లో 34, పెద్దపల్లి జిల్లాలో 29, మొత్తం 63 అని అన్నారు .నవంబర్,2025 లో సందర్శించిన హాట్ స్పాట్స్ మంచిర్యాల జిల్లాలో 115, పెద్దపల్లి జిల్లా లో 117, మొత్తం 232 అని తెలిపారు .

# సిఐటియు రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి:** మెదక్‌లో జరగనున్న సిఐటియు రాష్ట్ర ఐదో మహాసభల పోస్టర్లను సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జె. రాజేందర్ మాట్లాడుతూ డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. రాజ్య మహాసభలకు సభాధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు పనిచేయనున్నారని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి.వి. రాఘవులు, సిఐటియు అఖిల భారత అధ్యక్షులు కామ్రేడ్ కే. హేమలత హాజరు కానున్నారు. అలాగే అఖిల భారత కోశాధికారి కామ్రేడ్ సాయిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య, ఎస్.వి. రమ, రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు తదితరులు మాట్లాడనున్నారని చెప్పారు. బీజేపీ%-%ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నలుగురు లేబర్ కోడ్స్‌ను తెచ్చిందని రాజేందర్ విమర్శించారు. ఇవి కార్మికుల హక్కులను హరిస్తున్నాయని, కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చే




విధంగా ఉన్నాయని అన్నారు. ఈ నల్ల చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంకోసం సిఐటియు చేస్తోన్న పోరాటం కొనసాగుతుందని, మహాసభలలో భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించనున్నట్లు తెలిపారు. కార్మికులు, నాయకులు, ప్రజలు భారీగా హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఆర్. త్రివేణి, కోశాధికారి శంకర్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, బాలకిషన్, సహాయక కార్యదర్శులు వెలిశాల కృష్ణమాచారి, నగరం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న శ్రీరాంపూర్ లో ప్రగతి స్టేడియంలో అయ్యప్ప స్వాముల మహా సంగమం పడి పూజ

- అయ్యప్ప స్వాములచే అగ్నిగుండాల ప్రవేశం
- వాల్ పోస్టర్ ను విడుదల చేసిన జీఎం శ్రీనివాస్



**మంచిర్యాల ,03,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి స్టేడియంలో ఈ నెల 8న (సోమవారం) అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ శాఖ అధ్వర్యంలో లోక కళ్యాణార్ధం జిల్లా స్థాయిలో అయ్యప్ప స్వాముల మహా సంగమం, మహా పడి పూజా మహోత్సవాన్ని నిర్వాహిసున్నట్లు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ శివకుమార్, ప్రధాన కార్యదర్శి భాస్కరి రాజేశం లు తెలిపారు . ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములచే అగ్ని ప్రవేశం (అగ్ని గుండాలు) కార్యక్రమం వాల్ పోస్టర్ ను జీఎం ఎం శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జీఎం ఎం శ్రీనివాస్, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ శివకుమార్, ప్రధాన కార్యదర్శి భాస్కరి రాజేశంలు మట్లాడారు. కేరళకు చెందిన బ్రహ్మ శ్రీ సంజీవ నంభూద్రి గురుస్వామిచే ఈ నెల 8 న సోమవారం సాయంత్రం 6 గంటలకు అయ్యప్ప స్వామి మహా మండల పడి పూజ కార్యక్రమం జరుగుతుందని, సాయంత్రం 6 గంటలకు ఆర్కే 8 కాలనీలోని విఘ్నేశ్వర ఆలయం నుంచి అయ్యప్ప స్వాములు, 108 మంది మహిళా మాతలచే హారతి దీపారాదనలతో, నగర సంకీర్తనలతో అయ్యప్ప భక్తులచే పేటుతుల్లి నృత్యాలతో అయ్యప్ప, గణపతి, కుమారస్వామిల దేవతల చిత్ర పటాలను ఆర్కే 6 గుడిసెలు, గాంధీనగర్, హిమ్మత్నగర్ల మీదుగా శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియం వరకు శోభాయాత్రగా ఊరేగింపు నిర్వహించ బడుతుందన్నారు. మద్యాహ్నం 1 గంటకు అయ్యప్ప స్వాములకు, భక్తులకు భిక్షా (అన్నదానం) కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా స్థాయిలో నిర్వహించే అయ్యప్ప స్వామి మహా మండల పడి పూజా కార్యక్రమానికి మంచిర్యాల, మందమర్రి, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, రామక్రిష్ణాపూర్, చెన్నూర్, జైపూర్, లక్షెట్టిపేట, జన్నారం, దండెపల్లి, సీసీసీ, కరింనగర్ జిల్లా మంథిని, పెద్దపల్లి, రామగుండం, గోదావరిఖని, మహారాష్ట్ర సిరివంచల నుండి అయ్యప్ప స్వాములు హాజరవుతారని వివరించారు. నేటి ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు చకిలం శ్రావణ్ చింటు, కార్యదర్శి పడాల లింగయ్య, దాసరి నవీన్, జమాల్పూర్, శ్రావణ్, తళాల శివ, ఆనకారి హరీష్, ప్రసాద్, నాతాడి కొండాల్ రెడ్డి, దాసరి కళ్యాణ్, తాటిపాముల సత్యనారాయణ, జక్కెన రమేష్, ఎగ్గడి వినోద్కుమార్, మాటూరి వంశీ, ఆడేటి అశోక్, సాత్విక్ లు పాల్గొన్నారు.


# పన్నుల వసూళ్లలో మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని సూచన




**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఇంటి పన్ను, నీటి పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ వసూళ్లపై మున్సిపల్ సిబ్బందితో సాధారణ సమీక్ష సమావేశం నిర్వహించరు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2024%-%25 సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నుల మ్యానువల్ రశీదులను ఆన్లైన్లో నమోదు చేసే పని జరుగుతోందని చెప్పారు. అలాగే 2025%-%26 సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను ప్రజలు వీలైనంత త్వరగా ఆన్లైన్ ద్వారా చెల్లించాలని సూచించారు. పన్నుల వసూలు కోసం మున్సిపల్ సిబ్బంది ఇంటింటికీ వచ్చినప్పుడు వారికి సహకరించాలని, పట్టణ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ గతో పాటు మేనేజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాల పరిశీలన ఎన్నికల ఏర్పాట్లు పటిష్టం

**జైపూర్, డిసెంబర్ 03:(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం జైపూర్ మండలంలోని మిట్టపల్లి, ఇందారం,శెట్టిపల్లి, వేలాల క్లస్టర్లలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను అధికారులు సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డులపై ఫారం 1 ఎన్నికల నోటీసును సంబంధిత ఆర్ ఓ ఎస్, ఏ ఆర్ ఓ ఎస్, సమక్షంలో అధికారుల ద్వారా అంటించారు,నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని, కేంద్రాల వద్ద శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చూడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఇందారం చెక్ పోస్టును కూడా పరిశీలిస్తూ, ఎన్నికల ప్రచార కదలికలు, వాహనాల తనిఖీ, మరియు మోడల్ కోడ్ అమలు పరిస్థితులపై అధికారులు



సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి. సత్యనారాయణ, తహసీల్దార్ వనజ రెడ్డి,ఈ ఆర్ డబ్ల్యు ఎస్ ఎ. విద్యాసాగర్,ఎంపీవో శ్రీపతి బాపురావు,ఐదు క్లస్టర్ల సంబంధిత అధికారులు పోలీస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# సి ఎస్ ఆర్ యాక్టివిటీస్ కొరకు చెక్కు అందజేత

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 3, (ప్రజా జ్యోతి):** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ పరిధిలో సి ఎస్ ఆర్ యాక్టివిటీస్ కొరకు ఏటా టెక్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ – హైద రాబాద్ సంస్థ ప్రతినిధులు చె క్కు అందజేయడం జరిగిందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ తెలిపా రు. బుధవారం ఐ టి డి ఎ ఉ ట్నూర్ ప్రాజెక్టు అధికారి చాం బర్ లో ఏటా టెక్ పోర్ట్స్ ప్రై వేట్ లిమిటెడ్ సంస్థ ప్రతిని ధులు ఉట్నూరు పరిధిలోని కోహినూర్ గిరిజన ఆశ్రమ పా ఠశాల అభివృద్ధి కొరకు 3 లక్షల రూపాయల చెక్కును ప్రాజెక్టు అధికారికి అందజేశారు.

# అక్రమంగా మద్యం బెల్ట్ షాప్ లు నిర్వయిస్తే కేసులు నమోదు చేస్తాం ఎస్సై శ్రీకాంత్




**సారంగాపూర్, డిసెంబర్ 03,ప్రజా జ్యోతి:** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో నిర్మల్ జిల్లా ఎస్పి డా,జానకీ షర్మిల ఆదేశాల ప్రకారం అక్రమ మద్యం అమ్మకాలు, రవాణా పైన దృష్టి సారించారు. మండలంలోని కుప్టి తండాలో బెల్ట్ షాప్ తనిఖీ చేసి సుమారు 41.79 లీటర్ల అక్రమ మద్యం 17,791 రూపాయల విలువ గల అక్రమ మద్యం స్వాధీనం చేసుకొని బెల్ట్ షాప్ నిర్వాహకుడు పోటిండ్ల రాములు పైన కేసు నమోదు చేశామని, ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది ప్రేమ్ సింగ్, ఆకాష్ ఉన్నారు.

# పెగడపల్లి ప్రాంతంలో పులి సంచారం

**జైపూర్:డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండల పరిధిలోని పెగడపల్లి, గంగిపల్లి, నర్సింగాపూర్, మద్దులపల్లి,కుందారం గ్రామాల పరిసర అటవీ ప్రాంతంలో పెద్ద పులి సంచారం ఉన్నట్లు అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.గ్రామ ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉన్న పొలాల్లో ఎవరూ విద్యుత్ తీగలు, ఉచ్చులు అమర్చరాదని అధికారులు స్పష్టం చేశారు.అటవీ ప్రాంతంలో వ్యవసాయ పనులు చేసుకునే వారు భద్రతను దృష్టిలో ఉంచుకొని పనులను త్వరగా ముగించుకొని సాయంత్రం 4 గంటలలోపే ఇంటికి చేరుకోవాలని సూచించారు.పశువులు, గొర్రెలను మేపే వారు కూడా తదుపరి అధికారిక సమాచారం వెలువడే వరకు అడవికి వెళ్లకూడదని అటవీ శాఖ సూచించింది.గ్రామాల పరిసరాల్లో ఎవరికైనా పులి పాదముద్రలు లేదా సంచారానికి సంబంధించిన ఆనవాళ్లు గమనించిన వెంటనే సంబంధిత అటవీ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.అధికారుల సూచనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

# మందుల వ్యాపారం మాయాజాలం!ఫార్మసీల పై అధికారుల నియంత్రణ కరువు!

మంచిర్యాలరూరల్ డిసెంబర్03,ప్రజాజ్యోతి: మంచిర్యాల జిల్లాలో ఫార్మసీ వ్యాపారం నిత్యం విస్తరిస్తూ ఆరోగ్య రంగాన్ని డబ్బు ఆర్జన రాజ్యంలోకి లాగిపెడుతోంది.జిల్లా పరిధిలోనే 250కు పైచిలుకు ఫార్మసీ దుకాణాలు నెలకొల్పబడటం ప్రజలను ఆశ్చర్యపరుస్తోంది ఎక్కడ ఖాళీ దుకాణం కనిపించినా,పూటకో ఫార్మసీ స్థాపిస్తున్న దందా జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తోంది.కొంతమంది బడా వ్యాపారులు ఫార్మసీ రంగాన్ని పూర్తిగా లాభాల దుకాణంగా మలచి తమ సామ్రాజ్యాలను కట్టేశారు.ఫార్మసీలు స్థాపించేటప్పుడు పాటించాల్సిన కనీస నిబంధనలూ,అర్హతలూ,సిబ్బంది అర్హతలూ గాలికొదిలేసిన పరిస్థితి స్పష్టంగా కనబడుతోంది. ్సర్టిఫికెట్ల దందా..అగ్రిమెంట్లతో నడుస్తున్న ఫార్మసీలు బీ-ఫార్మసీ పూర్తి చేసిన నిరుద్యోగ యువకుల విద్యాసర్టిఫికెట్లను స్వాధీనం చేసుకుని వారి పేర్లతో భారీగా ఫార్మసీలు నడుపుతున్న వ్యాపారులు అసలు యజమానులుగా ఉండరు. ఒక సంవత్సరానికి ఒక నిర్దిష్ట మొత్తం చెల్లించి విద్యార్థి పేరును వినియోగించుకుంటూ ఫార్మసీ చట్టాన్ని బేఖాతరు చేసే వ్యవస్థ బహిర్గతమవుతోంది. ఔషధాలపై అనుభవం లేని సిబ్బంది..ప్రమాదంలో ప్రజల ఆరోగ్యం ఔషధాలపై అవగాహన లేని ఫార్మసీ శిక్షణ లేదా ఔషధ పరిజ్ఞానం లేని వ్యక్తులను విధుల్లో చేర్చుకుని "మందుల వ్యాపారాన్ని" నడుపుతున్నారు.రోగి ఆరోగ్యంపై చిన్న తప్పు కూడా ప్రాణంతకమవుతుందని తెలిసినాడబ్బుకే మక్కువతో అనుభవం లేని చేతుల్లో ప్రాణరక్షణ ఔషధాలు పెట్టేస్తున్నారు. వైద్యులు సూచించిన కంపెనీ మందులు ఇవ్వమంటే,"మా దగ్గర ఆ కంపెనీ లేదు ఇది ఇంకా మంచి కంపెనీ" అంటూ అధిక ధర గల మందులను బలవంతంగా అమర్చడం ఫార్మసీల రోజువారీ పని.ఒకే ప్రభావం కలిగిన మందులకు కంపెనీ మార్చడం ద్వారా రోగుల జేబుకు రోజుకో రంధ్రం వేస్తున్నారు. జనరిక్ దుకాణాల పై ప్రజల్లో అవగాహన కరువు... దోపిడీకి కారణం జనరిక్ ఔషధాలు ప్రభుత్వ ఆధ్వర్యంలో అతి తక్కువ ధరలకు లభిస్తాయని తెలియక చాలా మంది రోగులు బ్రాండెడ్ ఔషధాల ధరలకు చితికిపోతున్నారు. ఉదాహరణకు అసిక్లోఫెనాక్ బ్రాండెడ్ ధర: ?40 అదే జనరిక్‌లో: ?10 సెఫిక్సిమ్ యాంటీ బయాటిక్ బ్రాండెడ్ ధర: ?140 %- ?%300 జనరిక్ ధర: ?50 ?%100 ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనరిక్ దుకాణాలకు ప్రజలు వెళ్లకపోవడం ఫార్మా మాఫియాలకు లాభదాయకంగా మారింది. వైద్యులు ఫార్మసీల కుమ్మక్కు కమిషన్ రాజ్యం గుదిగుచ్చుతుంది. కొంతమంది వైద్యులు నిర్దిష్ట కంపెనీ మందులను మాత్రమే రాయమని రోగులకు ఆదేశించే పరిస్థితి నెలకొంది.ఫార్మా కంపెనీలు%-%ఫార్మసీలు%-%వైద్యుల మధ్య కమిషన్ రాజ్యం స్పష్టంగా కనిపిస్తోంది.ఒక్కో ప్రిస్క్రిప్షన్‌కు పొందే కమిషన్ల కోసం రోగుల ఆరోగ్యాన్ని వ్యవహారంగా మలచిన దుస్థితి బాధాకరం.

# పూర్తి వసతులు అందించిన తర్వాతనే రామకృష్ణాపురం ఓపెన్ కాస్ట్ (ఫేజ్%-%2) బొగ్గు వెలికితీత పనులను ప్రారంభించాలి

మంచిర్యాల ,03,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : తమకు పునరావాసం , పూర్తి వసతులు అందించిన తర్వాతనే రామకృష్ణాపురం ఓపెన్ కాస్ట్ (ఫేజ్-2) బొగ్గు వెలికితీత పనులను ప్రారంభించాలని రామకృష్ణాపురం ఓపెన్ కాస్ట్ (ఫేజ్-2) ఏర్పాటు పై బుధవారం జరిగిన ప్రజాభి ప్రాయ సేకరణ సందర్భంగా ప్రభావిత గ్రామాల బాదితులు డిమాండ్ చేశారు. ప్లే కార్డు పట్టుకుని రోడ్డు మీద .భైటాఇంఛి ధర్నా చేశారు. దాంతో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రామకృష్ణాపురం ఓపెన్ కాస్ట్ (ఫేజ్-2) పర్యావరణ అనుమతుల కోసం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం-నిజామాబాద్ ఆధ్వర్యంలో రామకృష్ణాపురం గ్రామం, మందమర్రి మండలంలోని ఆర్‌కేపీ ఓపెన్ కాస్ట్ పాత ఆఫీస్ ప్రాంగణంలో ప్రభావిత గ్రామ ప్రజలతో మరియు ప్రజా ప్రతినిధులతో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాఖా డైరెక్టర్ కిషన్, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) చంద్రయ్య, సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. పోలీసుల బదోబస్తూ మధ్య ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అక్కడి ఎం కే 4 ప్రాంత ప్రజలు మాట్లడారు. ఓపెన్ కాస్ట్ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని, తాము మద్దతు ఇస్తున్నామని, తమకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలని, తమకు అనువైన చోట పునరావాసం కలిపించాలని, అక్కడ అన్నివసతులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు కూడా ప్రభావిత గ్రామాల ప్రజలకు గృహ సముదాయం, తాగునీరు, సాగునీటి సౌకర్యాలు, ఆర్థికపరమైన ప్రయోజనాలు, నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు, ఓపెన్ కాస్ట్‌కు అనుబంధ ఉద్యోగాలు,




విద్య %-% వైద్య సదుపాయాలు సహా పూర్తి వసతులు అందించిన తర్వాతనే రామకృష్ణాపురం ఓపెన్ కాస్ట్ (ఫేజ్%-%2) బొగ్గు వెలికితీత పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సెక్రటరీ జనరల్ ఐఎన్టీయూసీ అండ్ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐఎన్టీయూసీ కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు, జెట్టి శంకర్రావు, సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు పాల్గొని మాట్లాడారు. గతంలో చేపట్టిన ఓపెన్ కాస్ట్ పర్యావరణ అనుమతి ప్రజాభిప్రాయ సేకరణలో ప్రభావిత గ్రామాలకు వాగ్దానం చేసిన సౌకర్యాలను అందించడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యం వహించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇదే పరిస్థితి మరోసారి చోటు చేసుకోకూడదని స్పష్టం చేశారు. రామకృష్ణాపురం ఓపెన్ కాస్ట్ (ఫేజ్-2) ప్రభావిత గ్రామాల ప్రజల విషయంలో యాజమాన్యాలు పూర్తి బాధ్యత వహించి అన్ని సౌకర్యాలను నిర్ధారించాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఓపెన్ కాస్ట్ యాజమాన్యాలు మరియు ప్రభుత్వ అధికారులకు విన్నవిస్తూప్రభావిత గ్రామాల ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పించి న్యాయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నుంచి కేంద్ర నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, మిట్ట సూర్యనారాయణ, రామ్ శెట్టి నరేందర్, భూమయ్య మరియు శ్రీరాంపూర్, మందమర్రి ప్రాంతాల నుండి కేంద్ర, బ్రాంచ్ నాయకులు పాల్గొన్నారు .



## గని ప్రమాదం లో గాయపడిన సింగరేణి ఉద్యోగులను పరామర్శించిన ఐఎన్టీయూసీ నాయకులు

మంచిర్యాల ,03,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియా ఆర్ కే -7 ,ఆర్ కే న్యూటెక్ గనులలో వేరు వేరుగా జరిగిన ప్రమాదాల్లో గాయపడిన సింగరేణి ఉద్యోగులను ఐఎన్టీయూసీ నాయకులు సింగరేణి ఆసుపత్రి లో కలసి బుధవారం పరామార్శించారు . ఆర్ కే -7 గనిలో మంగళవారం నైట్ షిఫ్ట్ లో దాదాపు బుధవారం ఉదయం 2 ప్రాంతం లో గుర్రాల మహేందర్ అనే షార్ట్ ఫైర్ కేబుల్ వైరు తీస్తుండగా నడుముకు సంబంధించిన కండరాలు పట్టుకోవడం జరిగింది. చెప్పాలా.శ్రీనివాస్ అనే జనరల్ అసిస్టెంట్ కు ఎస్ డి ఎల్ కేబుల్ వర్క్ చేస్తుండగా మోకాళ్ళకు తగలడం జరిగింది. అదేవిధంగా ఆర్ కే న్యూటెక్ మైనుకు సంబంధించిన దేవేందర్ ట్రామర్ కు వర్కులో ఎస్ డి ఎల్ కేబుల్ తాకి గాయ పడ్డారు . వీరందరిని శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ , సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి.శంకర్రావు ఆధ్వర్యంలో గాయపడిన కార్మికులను నాయకులూ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచచారు . హాస్పటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్తో మాట్లాడారు .గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని తెలియజేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ గరిగస్వామి , జనరల్ సెక్రటరీ ఏనుగు.రవీందర్ రెడ్డి గారు,ఆర్ కే -7 పిట్ సెక్రటరీ రౌతు.సత్యనారాయణ, ఏరియా హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ మేకల.రాజన్న, ఏరియా అసిస్టెంట్ సెక్రటరీలు వెంకటేష్ , మంతెన.సమరం తదితర నాయకులు పాల్గొన్నారు .

## ఘనంగా కౌటాల లో అంతర్జాతీయ వికలాంగులదినోత్సవం వేడుకలు...

చింతలమానేపల్లి:డిసెంబర్ 03,(ప్రజాజ్యోతి): కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని భవితా సెంటర్లో ఎంపీపీ ఎస్ కౌటాల భవితా సెంటర్లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించుటకు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ గణపతి ను ఆహ్వానించారు. అనంతరం. వారు వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన, దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి భవిత సెంటర్ ఉపాధ్యాయురాలు కృష్ణవేణి మేడం, స్పెషల్ ఎడ్యుకేటర్ సిహెచ్ మహేశ్వర్ ఇంకా పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ శ్రీనివాస్ సార్ రామా గౌడ్,హెచ్ఎం గణపతి సార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గోదావరి రక్షిత మంచినీటిని సరఫరా చేయడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా వైఫల్యం చెందింది

**మంచిర్యాల ,03,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని కార్మికులు నివసించే కాలనీలకు అలాగే మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరియాకు గోదావరి రక్షిత మంచినీటిని సరఫరా చేయడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా వైఫల్యం చెందిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్ ) నాయకులు ఆరోపించారు . మంచిర్యాల గోదావరి నదిలో సింగరేణి యాజమాన్యం ఆద్వర్యం లో కోట్ల రూపాయలతో నిర్మించబడిన ఇంటెక్ వెల్ ఫిల్టర్ బెడ్ ను , గోదావరి రక్షిత మంచినీటి సరఫరా తీరును బుధవారం సందర్శించి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భవిష్యత్తులో నీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండుట కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకొని సివిల్ డిపార్ట్మెంట్లో సిబ్బందిని పెంచి గతంలో కోట్ల రూపాయలతో నిర్మించ బడిన ఇంటెక్ వెల్ ఫిల్టర్ బెడ్ ను అందుబాటు తెవాలన్నారు . శ్రీరాంపూర్ ఏరియా లోని శ్రీరాంపూర్ కాలనీ మరియు ఆర్కే-8 , ఆర్కే-6 కాలనీ మరియు గుడిసెలు, గాంధీనగర్,కృష్ణ కాలనీలకు గత మూడు రోజుల నుంఛి గోదావరి రక్షిత మంచినీటిని సరఫరా చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అదేవిధంగా మందమర్రి, రామ కృష్ణాపూర్ ఏరియా లో కూడా ఇదే పరిస్థితి ఉన్నదన్నారు .శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ కాలనీ ,గోదావరి కాలనీ , నాగార్జున,కొత్త నాగార్జున కాలనీలకు, సిసిసి టౌన్షిప్ లకు నీటి సరఫరాలో పూర్తిగా అంతరాయం ఏర్పడిందని , దీనిమీద పూర్తిగా దృష్టి సారించాల్సిన యాజమాన్యం మీనమేషాలు లెక్కిస్తున్నదన్నారు . తద్వారా గోదావరి నది వద్ద ఉన్న పంప్ హౌస్ లోని ఆరు పంపులు(190 ఎచ్ పి సామర్థ్యం కలిగిన) ఉండగా కేవలం రెండు పంపుల ద్వారానే నీటి సరఫరా చేయటం వలన కేవలం రెండు మూడు కాలనీలకు మాత్రమే నీటి సరఫరా అవుతున్నదని యాజ మాన్యం, కార్మికులు , కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్నామని గనులు, డిపార్ట్మెంట్ లలో ఎల్ఈడి స్క్రీన్లు, కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ



ఆచరణలో మాత్రం పూర్తిగా విఫ్లమైనట్టుగా స్పష్టంగా తెలుస్తుందన్నారు .సిఎస్ఆర్ , ఎస్ఎంఎస్టి , డిఎంఎఫ్టి నిధుల ద్వారా ఎక్కడో ఉన్న సింగరేణి సంబంధంలేని ప్రాంతాలలో స్కిల్ డెవలప్మెంట్ అని , యూనివర్సిటీలలో ల్యాబ్ లు, ఫర్నిచర్ల కొరకు ఐఏఎస్ ప్రిమలరి అభ్యర్థుల కొరకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టిన యాజమాన్యం సింగరేణి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు మాలిక వసతులను కల్పించడంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకపోవటం అత్యంత దారుణమైన విషయమన్నారు . సింగరేణి యాజమాన్యం వెంటనే గోదావరి రక్షిత మంచినీటి సరఫరాలను పునరుద్ధరించి భవిష్యత్తులో నీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండుట కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరారు . యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయమైన చర్యలు తీసుకొని నీటి సరఫరా చేయకపోతే కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి, సురేందర్ రెడ్డి , శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ , కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య , కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్ , ఏరియా కార్యదర్శి గడ్డం మైపాల్ రెడ్డి , పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు డీఎస్పీ వహీదుద్దీన్ పర్యవేక్షణలో భాగంగా రాబోయే పంచాయితీ ఎన్నికల

**సిర్పూర్(టి)నియోజకవర్గం డిసెంబర్ 3,ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతికపంత్ ఆదేశాల మేరకు కాగజ్నగర్ డిఎస్పి వహీద్దుద్దిన్ పర్యవేక్షణలో, సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ ఎస్సైలు సురేష్,చంద్రశేఖర్, సర్తాజ్ పాషా,నరేష్ ,పోలీస్ బలగాలతో కలిసి సిర్పూర్ (టి) కౌటాల మండలంతో పాటు మొత్తం పేట్ గ్రామంలో పోలీసుల ఫ్లగ్ మార్చు కార్యక్రమం స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఫ్లగ్మార్చ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీఎస్పీ వహీదుద్దీన్, సిఐ సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫ్లగ్ మార్చ్ కార్యక్రమాన్ని పోలీస్ సిబ్బందితో కలిసి సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్ నుండి గోవిందపూర్ వరకు నిర్వహించిన అనంతరం ముత్తంపేట్ గ్రామంతో పాటు కౌటాల మండల కేంద్రంలో నిర్వహించారు.సిఐ సంతోష్ కుమార్ తో కలిసి కాగజ్నగర్ డిఎస్పి వహీద్ ఉద్దీన్ మాట్లా డుతూ...రాబోయే గ్రామపంచా యతీ ఎన్నికలను దృష్టిలో ఉంచు కొని భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయడమే లక్ష్యంగా పోలీస్ బల గాలతో కలిసి ఫ్లగ్ మార్చ్ నిర్వహి స్తున్నామని అన్నారు.ఎన్నికలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, అవసరమైతే అదనపు బలగాలతో బందోబస్తు మోహరిం పుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నామని అన్నారు.సున్నితమైన ప్రాంతాల ను ఇప్పటికే గుర్తించి పర్యవేక్షణ ను మరింత బలోపేతం చేస్తున్న ట్లు పేర్కొన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా పోలీసులు అప్రమత్తంగా ఉండి ఎన్నికల నిర్వహణ కోసం అన్ని భద్రతా చర్యలు చేపడతా రని తెలిపారు. ఎన్నికలను ప్రభా వితం చేసే చట్టవిరుద్ధ చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పోలీస్ శాఖ శాంతి యుత,స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.









# పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కార్యచరణ ప్రకారం సెలవులు ఖరారు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ,03,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కార్యచరణ ప్రకారం సెలవులు ఖరారు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ కార్యా లయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవుగా ప్రకటించడం జరిగిందని, తమ ఓటు హక్కును వినియోగించు కోవాలనుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, సేవల అత్యవసరతకు లోబడి ఆ రోజు కార్యాలయానికి ఆలస్యంగా హాజరు కావడం / కార్యాలయం నుండి త్వరగా వెళ్లడం / తక్కువ వ్యవధి గైర్హాజరు విధానాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ఎన్నికల కోసం ఉపయో గించబోయే ప్రజా భవనాలు, విద్యా సంస్థల భవనాలు, ఇతర భవనాలకు పోలింగ్ రోజున ప్రభుత్వ సెలవు , పోలింగ్ రోజుకు ముందు రోజు స్థానిక సెలవుగా పరిగణించబడుతుందన్నారు . దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట మండలాలకు ఈ నెల 10వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 11వ తేదీ (పోలింగ్ రోజు), బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూర్, వేమనపల్లి మండలాలకు ఈ నెల 13వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 14వ తేదీ (పోలింగ్ రోజు), భీమారం, జైపూర్, చెన్నూరు, కోటపల్లి, మందమర్రి మండలాలకు ఈ నెల 16వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 17వ తేదీ (పోలింగ్ రోజు) లలో సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ప్రకటించిన ప్రాంతాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/సంస్థల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజు స్థానిక సెలవు ప్రకటించబడిందని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఉన్న సంబంధిత అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/వ్యాపార/పరిశ్రమ యాజమాన్యాలు తమ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పైన తెలిపిన ప్రకారం ఆ రోజులను వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని తెలిపారు.

# ఘనంగా కౌటాల లో అంతర్జాతీయ వికలాంగులదినోత్సవం వేడుకలు...

**చింతలమానేపల్లి:డిసెంబర్ 03,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని భవితా సెంటర్లో ఎంపీపీ ఎస్ కౌటాల భవితా సెంటర్లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించుటకు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ గణపతి ను ఆహ్వానించారు. అనంతరం. వారు వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన, దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి భవిత సెంటర్ ఉపాధ్యాయురాలు కృష్ణవేణి మేడం, స్పెషల్ ఎడ్యుకేటర్ సిహెచ్ మహేశ్వర్ ఇంకా పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ శ్రీనివాస్ సార్ రామా గౌడ్,హెచ్ఎం గణపతి సార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాబాపూర్ 1వ వార్డ్: కాంగ్రెస్ అభ్యర్థిగా చునర్కర్ దీపక్ నామినేషన్

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్: బాబాపూర్ గ్రామ పంచాయతీ 1వ వార్డ్ మెంబర్ పోసిషన్ కోసం కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి చునర్కర్ దీపక్ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలతో కలిసి దీపక్ తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించి, 1వ వార్డ్ అభివృద్ధి, గ్రామ ప్రజల సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలు హాజరై దీపక్ అభ్యర్థిత్వానికి మద్దతు వ్యక్తం చేశారు.

# గోదావరి రక్షిత మంచినీటిని సరఫరా చేయడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా వైఫల్యం చెందింది

**మంచిర్యాల ,03,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని కార్మికులు నివసించే కాలనీలకు అలాగే మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరియాకు గోదావరి రక్షిత మంచినీటిని సరఫరా చేయడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా వైఫల్యం చెందిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్ ) నాయకులు ఆరోపించారు . మంచిర్యాల గోదావరి నదిలో సింగరేణి యాజమాన్యం ఆద్వర్యం లో కోట్ల రూపాయలతో నిర్మించబడిన ఇంటెక్ వెల్ ఫిల్టర్ బెడ్ ను , గోదావరి రక్షిత మంచినీటి సరఫరా తీరును బుధవారం సందర్శించి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భవిష్యత్తులో నీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండుట కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకొని సివిల్ డిపార్ట్మెంట్లో సిబ్బందిని పెంచి గతంలో కోట్ల రూపాయలతో నిర్మించ బడిన ఇంటెక్ వెల్ ఫిల్టర్ బెడ్ ను అందుబాటు తెవాలన్నారు . శ్రీరాంపూర్ ఏరియా లోని శ్రీరాంపూర్ కాలనీ మరియు ఆర్కే-8 , ఆర్కే-6 కాలనీ మరియు గుడిసెలు, గాంధీనగర్,కృష్ణ కాలనీలకు గత మూడు రోజుల నుంఛి గోదావరి రక్షిత మంచినీటిని సరఫరా చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అదేవిధంగా మందమర్రి, రామ కృష్ణాపూర్ ఏరియా లో కూడా ఇదే పరిస్థితి ఉన్నదన్నారు .శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ కాలనీ ,గోదావరి కాలనీ , నాగార్జున,కొత్త నాగార్జున కాలనీలకు, సిసిసి టౌన్షిప్ లకు నీటి సరఫరాలో పూర్తిగా అంతరాయం ఏర్పడిందని , దీనిమీద పూర్తిగా దృష్టి సారించాల్సిన యాజమాన్యం మీనమేషాలు లెక్కిస్తున్నదన్నారు . తద్వారా గోదావరి నది వద్ద ఉన్న పంప్ హౌస్ లోని ఆరు పంపులు(190 ఎచ్ పి సామర్థ్యం కలిగిన) ఉండగా కేవలం రెండు పంపుల ద్వారానే నీటి సరఫరా చేయటం వలన కేవలం రెండు మూడు కాలనీలకు మాత్రమే నీటి సరఫరా అవుతున్నదని యాజ మాన్యం, కార్మికులు , కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్నామని గనులు, డిపార్ట్మెంట్ లలో ఎల్ఈడి స్క్రీన్లు, కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ



ఆచరణలో మాత్రం పూర్తిగా విఫలమైనట్టుగా స్పష్టంగా తెలుస్తుందన్నారు .సిఎస్ఆర్ , ఎస్ఎంఎస్టి , డిఎంఎఫ్టి నిధుల ద్వారా ఎక్కడో ఉన్న సింగరేణి సంబంధంలేని ప్రాంతాలలో స్కిల్ డెవలప్మెంట్ అని , యూనివర్సిటీలలో ల్యాబ్ లు, ఫర్నిచర్ల కొరకు ఐఏఎస్ ప్రిమలరి అభ్యర్థుల కొరకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టిన యాజమాన్యం సింగరేణి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు మౌలిక వసతులను కల్పించడంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకపోవటం అత్యంత దారుణమైన విషయమన్నారు . సింగరేణి యాజమాన్యం వెంటనే గోదావరి రక్షిత మంచినీటి సరఫరాలను పునరుద్ధరించి భవిష్యత్తులో నీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండుట కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరారు . యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయమైన చర్యలు తీసుకొని నీటి సరఫరా చేయకపోతే కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి, సురేందర్ రెడ్డి , శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ , కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య , కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్ , ఏరియా కార్యదర్శి గడ్డం మైపాల్ రెడ్డి , పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు డీఎస్పీ వహీదుద్దీన్ పర్యవేక్షణలో భాగంగా రాబోయే పంచాయితీ ఎన్నికల

**సిర్పూర్(టి)నియోజకవర్గం డిసెంబర్ 3,ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతికపంత్ ఆదేశాల మేరకు కాగజ్నగర్ డిఎస్పి వహీద్దుద్దీన్ పర్యవేక్షణలో, సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ ఎస్సైలు సురేష్,చంద్రశేఖర్, సర్తాజ్ పాషా,నరేష్ ,పోలీస్ బలగాలతో కలిసి సిర్పూర్ (టి) కౌటాల మండలంతో పాటు మొత్తం పేట్ గ్రామంలో పోలీసుల ఫ్లగ్ మార్చు కార్యక్రమం స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఫ్లగ్మార్చ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీఎస్పీ వహీదుద్దీన్, సిఐ సంతోష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫ్లగ్ మార్చ్ కార్యక్రమాన్ని పోలీస్ సిబ్బందితో కలిసి సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్ నుండి గోవింద్పూర్ వరకు నిర్వహించిన అనంతరం ముత్తంపేట్ గ్రామంతో పాటు కౌటాల మండల కేంద్రంలో నిర్వహించారు.సిఐ సంతోష్ కుమార్ తో కలిసి కాగజ్నగర్ డిఎస్పి వహీద్ ఉద్దీన్ మాట్లా డుతూ...రాబోయే గ్రామపంచా యతీ ఎన్నికలను దృష్టిలో ఉంచు కొని భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయడమే లక్ష్యంగా పోలీస్ బల గాలతో కలిసి ఫ్లగ్ మార్చ్ నిర్వహి స్తున్నామని అన్నారు.ఎన్నికలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, అవసరమైతే అదనపు బలగాలతో బందోబస్తు మోహరిం పుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నామని అన్నారు.సున్నితమైన ప్రాంతాల ను ఇప్పటికే గుర్తించి పర్యవేక్షణ ను మరింత బలోపేతం చేస్తున్న ట్లు పేర్కొన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా పోలీసులు అప్రమత్తంగా ఉండి ఎన్నికల నిర్వహణ కోసం అన్ని భద్రతా చర్యలు చేపడతా రని తెలిపారు. ఎన్నికలను ప్రభా వితం చేసే చట్టవిరుద్ధ చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పోలీస్ శాఖ శాంతి యుత,స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కార్యచరణ ప్రకారం సెలవులు ఖరారు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ,03,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కార్యచరణ ప్రకారం సెలవులు ఖరారు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవుగా ప్రకటించడం జరిగిందని, తమ ఓటు హక్కును వినియోగించు కోవాలనుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, సేవల అత్యవసరతకు లోబడి ఆ రోజు కార్యాలయానికి ఆలస్యంగా హాజరు కావడం / కార్యాలయం నుండి త్వరగా వెళ్లడం / తక్కువ వ్యవధి గైర్హాజరు విధానాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ఎన్నికల కోసం ఉపయో గించబోయే ప్రజా భవనాలు, విద్యా సంస్థల భవనాలు, ఇతర భవనాలకు పోలింగ్ రోజున ప్రభుత్వ సెలవు , పోలింగ్ రోజుకు ముందు రోజు స్థానిక సెలవుగా పరిగణించబడుతుందన్నారు . దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట మండలాలకు ఈ నెల 10వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 11వ తేదీ (పోలింగ్ రోజు), బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూర్, వేమనపల్లి మండలాలకు ఈ నెల 13వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 14వ తేదీ (పోలింగ్ రోజు), భీమారం, జైపూర్, చెన్నూరు, కోటపల్లి, మందమర్రి మండలాలకు ఈ నెల 16వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 17వ తేదీ (పోలింగ్ రోజు) లలో సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ప్రకటించిన ప్రాంతాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/సంస్థల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజు స్థానిక సెలవు ప్రకటించబడిందని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఉన్న సంబంధిత అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/వ్యాపార/పరిశ్రమ యాజమాన్యాలు తమ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పైన తెలిపిన ప్రకారం ఆ రోజులను వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని తెలిపారు.

# ఘనంగా కౌటాల లో అంతర్జాతీయ వికలాంగులదినోత్సవం వేడుకలు...

**చింతలమానేపల్లి:డిసెంబర్ 03,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని భవితా సెంటర్లో ఎంపీపీ ఎస్ కౌటాల భవితా సెంటర్లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించుటకు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ గణపతి ను ఆహ్వానించారు. అనంతరం. వారు వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన, దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి భవిత సెంటర్ ఉపాధ్యాయురాలు కృష్ణవేణి మేడం, స్పెషల్ ఎడ్యుకేటర్ సిహెచ్ మహేశ్వర్ ఇంకా పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ శ్రీనివాస్ సార్ రామా గౌడ్,హెచ్ఎం గణపతి సార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాబాపూర్ 1వ వార్డ్: కాంగ్రెస్ అభ్యర్థిగా చునర్కర్ దీపక్ నామినేషన్

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 03 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్: బాబాపూర్ గ్రామ పంచాయతీ 1వ వార్డ్ మెంబర్ పోసిషన్ కోసం కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి చునర్కర్ దీపక్ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలతో కలిసి దీపక్ తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించి, 1వ వార్డ్ అభివృద్ధి, గ్రామ ప్రజల సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలు హాజరై దీపక్ అభ్యర్థిత్వానికి మద్దతు వ్యక్తం చేశారు.